షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 25: ఫరూఖ్‌నగర్ మండలంలోని రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌తో కలిసి సందర్శించి పూజలు చేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ సంపత్‌కుమార్, బక్కన్నయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, వీరేశంగుప్తా, రంగయ్యగౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, చందూనాయక్, జనార్దన్‌గౌడ్, రాజూ యాదవ్, వెంకటేశ్, అశోక్, రాఘవేందర్, నవీన్, వెంకటేశ్, ఆంజనేయులు, శ్రీకాంత్, రాజశేఖర్, సంజూనాయక్, సాయియాదవ్, తేజ, కిట్టు ఉన్నారు.

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 25 : ప్రభుత్వ పాఠశాలలల్లో సౌకర్యాల కల్పనకు దాతల సహకారం అభినందనీయమని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధి ఆలూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల్లో ఆలూరు గ్రామానికి చెందిన దాతలు శేఖర్‌గౌడ్, ఆంజనేయులు యాదవ్ ఆర్థిక సౌజన్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐ భూపాల్ శ్రీధర్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నేర నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భద్రతకు కృషి చేసి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు శేఖర్‌గౌడ్, ఆంజనేయులు యాదవ్‌కు ప్రత్యేకంగా అభినందనలతో పాటు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆలూర్ కారోబార్ నరేశ్, గ్రామస్తులు కవలంపేట శేఖర్, ఆంజనేయులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఆలూర్ జడ్పీహెచ్ఎస్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తదితరులు

కొత్తూరు: సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన దాతలను అభినందిస్తున్న సీఐ నరసింహారావు

ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

కొత్తూరు : మున్సిపాలిటీలో ఇటీవల నిర్మించిన గ్రామ దేవత ఆలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్, కొత్తూరు సీఐ నరసింహారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ దేవాలయాల్లో తరుచుగా దొంగలు పడుతున్న నేపథ్యంలో అన్ని గ్రామ ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. పోచమ్మ ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్, హనుమాన్ ఆలయంలో శ్రీనివాస్‌రెడ్డి, మైసమ్మ ఆలయంలో శించారి, ఎస్సీవాడ ఆలయంలో కౌన్సిలర్ ప్రసన్నలత సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. వీటిని పోలీస్‌స్టేషన్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేశామని సీఐ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎస్ఐలు మురళీగౌడ్, శ్రీనివాసులు, గ్రామ పెద్దలు సదానందంగౌడ్, కృష్ణ, యాదగిరి చారి, రవినాయక్, శ్రవణ్‌కుమార్, బాలరాజు, సాగర్, సురేశ్, రాఘవేందర్‌యాదవ్, సాయిచారి పాల్గొన్నారు.

రేఘడిగణాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చర్యలు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 25 : గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి అనుబంధ గ్రామం ఇంద్రారెడ్డి నగర్‌లో రూ.10 లక్షలు, ఖానాపూర్ గ్రామంలో రూ.15 లక్షలు, రేఘడిగణాపూర్ గ్రామంలో రూ.15 లక్షలు మొత్తం రూ.40 లక్షల ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణా పనులకు ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యం సాఫీగా సాగేలా త్వరితగతిన రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింహులు, రాంరెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఫిబ్రవరి 25: ఆమనగల్లు పట్టణంలో షాద్‌నగర్-మాడ్గుల రహదారుల విస్తరణకు ప్రజలు సహకరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రహదారుల విస్తరణపై అధికారులు, రహదారి పక్కన నివాస గృహాలకు చెందిన కుటుంబాలతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్లు పట్టణాన్ని రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని మాడ్గుల మండల కేంద్రానికి, షాద్‌నగర్ వెళ్లే రహదారుల విస్తరణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. రోడ్డు విభాగానికి ఇరువైపులా 30 ఫీట్లు విస్తరించి మొత్తం 60 ఫీట్లతో రహదారిని నిర్మిస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండవని సహకరించాలని కోరారు. ఇందుకు ప్రజలు నిరాకరిస్తూ రోడ్డు విభాగానికి ఒక్కో వైపు 30 ఫీట్లు చొప్పున విస్తరిస్తే ఇండ్లను పూర్తిగా కోల్పోతామని అందుకు తాము ఒప్పుకోమని, రోడ్డు విభాగానికి ఇరువైపులా 25 ఫీట్లతో విస్తరించి మొత్తం రహదారిని 50 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేపడితే ఒప్పుకుంటామని బాధితులు తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే ముందు వినిపించారు. దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణ ప్రజల కోరికను ఏకీభవిస్తూ 50 ఫీట్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపడుతామని అందరూ అధికారులకు సహకరించాలని సూచించారు. రహదారి విస్తరణలో పూర్తిగా ఇండ్లు కోల్పోయిన అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ లలిత, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, రోడ్లు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు

డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి
కేశంపేట పీహెచ్‌సీ, కేజీబీవీల సందర్శన

కేశంపేట, ఫిబ్రవరి 25: మండలంలో 30ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ డిజిటల్ కార్డులను ఆన్‌లైన్‌లో పొందుపరిచి లబ్ధిదారులకు అందజేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. కేశంపేట పీహెచ్‌సీతోపాటు పాటిగడ్డ సమీపంలోని కేజీబీవీలను డిప్యూటీ డీఎంహెచ్‌వో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ హెల్త్ డిజిటల్ కార్డు ఉన్నవారికి రూ.5లక్షల వరకు చికిత్స ఖర్చులను కేంద్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. స్థానిక పీహెచ్‌సీలో మహిళల ప్రసూతీ సంఖ్యను పెంచాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు సబ్ సెంటర్లల్లో ఉన్న ప్రజలందరికీ ఈ కార్డులు అందజేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఓపీ రిజిస్టర్‌తోపాటు ఆరోగ్యం మహిళా కార్యక్రమంలో సేకరించిన రక్త నమూనాలను పరిశీలించారు. అక్కడి నుంచి పాటిగడ్డ కేజీబీవీకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి తావులేకుండా చదువుకోవాలని, ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కేశంపేట ప్రాథమిక వైద్యాధికారిణి నిఖిత, షాద్‌నగర్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఎంపీహెచ్ఈవోలు నర్సింహారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కేజీబీవీ ఎస్‌వో గౌసియాబేగం, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

బోరు మీటర్లు, కేబుల్ వైరు చోరీ

షాబాద్(మొయినాబాద్), ఫిబ్రవరి 25: గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ పొలాల వద్ద బోరు మీటర్లు, కేబుల్ వైరు చోరీ చేసిన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరేందర్, అంతయ్య, పొద్దుటూరి మల్లేశ్ పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తులు 4 బోరు మీటర్లు, కేబుల్ వైరు దొంగతనం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫామ్ హౌస్ ఓనర్‌పై కేసు

షాబాద్(మొయినాబాద్), ఫిబ్రవరి 25: అనుమతులు లేకుండా డీజే సౌండ్‌తో పార్టీ నిర్వహించిన ఓ ఫామ్‌హౌస్ ఓనర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మొయినాబాద్ మండల పరిధిలోని ఓ ఫామ్‌హౌస్‌పై మంగళవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. ఫామ్ హౌస్ ఓనర్ ఎలాంటి అనుమతులు లేకుండా డీజే సౌండ్‌తో పార్టీ చేస్తుండడంతో అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

షాబాద్(మొయినాబాద్), ఫిబ్రవరి 25: గడ్డి మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన నాగులపల్లి ప్రభాకర్ ఈ నెల 19వ తేదీన గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు అతడిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

షాబాద్(మొయినాబాద్), ఫిబ్రవరి 25: ఓ వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చిన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన ధన్‌రాజ్ అనే వ్యక్తి ఈ నెల 24వ తేదీన రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి మాస్కులు ధరించి వాళ్ల ఇంటికి రాగా, ధన్‌రాజ్ భార్య సరిత కేకలు వేయడంతో ఆమెను బెదిరించారు. దీంతో ఆమె భర్త నిద్రలేచి వారిని బెదిరించడంతో అక్కడి నుంచి పారిపోయారు. తిరిగి మరో ఇద్దరితో కలిసి వచ్చి ఆయుధాలతో ధన్‌రాజ్‌పై దాడి చేశారు. ధన్‌రాజ్ గొంతు, చెవి కోసి పారిపోయారు. ప్రస్తుతం బాధితుడు నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

యేసురత్నం(ఫైల్)

యాచారం, ఫిబ్రవరి25: తల్లిని చూసి వస్తానని ఇంటినుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. సీఐ కృష్ణంరాజు తెలిపిన కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, తారులువాడు మండలం, గొల్లపల్లె గ్రామానికి చెందిన వేసపోగు యేసురత్నం (40) తన కుటుంబ సభ్యులతో కలిసి యాచారం మండలంలోని తాటిపర్తి గ్రామానికి వచ్చి కొంత కాలంగా మేస్త్రీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత డిసెంబర్ 8న తన సొంత ఊరులో ఉన్న తల్లి ఆరోగ్యం బాగలేదని చూసి వస్తానని కుటుంబ సభ్యులతో చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. తిరిగి తాటిపర్తికి రాకపోవడం, సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో తన కుటుంబ సభ్యులు అతడికోసం బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి భార్య పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యేసురత్నం ఆచూకీ తెలిసిన వారు 8712662724, 8712662725, 8712662726కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

బీఆర్ఎస్ నాయకుడికి పితృవియోగం

మంచాల, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ తండ్రి అంజయ్య మంగళవారం ఆరుట్లలో అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అంజయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిషన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన అంత్యక్రియలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంజయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

బడ్జెట్‌లో పేదలను విస్మరించింది

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 25: దేశంలోని అన్ని రంగాలను కార్పొరేట్ పరం చేసి కార్మికుల హక్కులను ప్రధాన మంత్రి మోదీ కాలరాస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జంగారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలో కేంద్ర బడ్జెట్- ప్రజలపై ప్రభావం అనే అంశంపై సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థాయి సెమినార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రైతులు, కార్మికులు సంపదను ఉత్పత్తి చేస్తుంటే అది కార్పొరేట్ చేతుల్లోకి వెళుతుందన్నారు. కార్మికుల చట్టాలను తుంగలో తొక్కి పేదల బతుకులను రోడ్డు పాలు చేస్తున్నారని అన్నారు. కేంద్రం బడ్జెట్‌లో సైతం పేద ప్రజలను విస్మరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద, కార్మిక, కర్షక వర్గాలపై అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్, అధ్యక్షుడు రాజు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామ చందర్, మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజయ్య, జగన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్, కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్‌కు వినతి అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు

మాడ్గుల, ఫిబ్రవరి 25: గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు వారికి రావాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జనవరి జీతాలు ఇప్పటికీ ఇవ్వలేదని వారు తెలిపారు. ప్రతి నెలా మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని కోరారు. వేసవి కాలంలో ఒకపూట పని నిర్వహించాలని వారు అధికారిని కోరారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ.. జీతాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కుటుంబాన్ని పోషించుకోవాలంటే పెద్ద సవాల్‌గా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోని పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ షరీన్, ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య, మాడ్గుల మండల అధ్యక్షుడు జంగయ్య, కార్మికులు సంఘం నాయకులు బద్యానాయక్, పాల్గొన్నారు.

మండల నాయీ బ్రాహ్మణ కమిటీ ఎన్నిక



మంచాల, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా మంచాల గ్రామానికి చెందిన అశ్వల బాల్‌రాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నాయీ బ్రాహ్మణ సంఘం మండల సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆమంచ మల్లయ్య అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అశ్వల బాల్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా రమేశ్, జగన్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, చైర్ పర్సన్‌గా వెంకటేష్, నర్సింహ, దేవరకొండ నర్సింహ, కోశాధికారిగా రమేశ్, సహాయక కార్యదర్శిగా సురేశ్, సలహాదారులుగా మహేశ్, ఆంజనేయులు, యాదగిరి, వెంకటేశ్, సంతోశ్, ముత్యాలు, చంద్రకాంత్, శివను ఎన్నుకున్నారు.

ఫరూఖ్‌నగర్ మండలంలోని విఠ్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఐసడక్ ఆధ్వర్యంలో రాయికల్ టోల్‌ప్లాజా నిర్వాహకులు జగదీశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, సందీప్ దుస్తులను పంపిణీ చేశారు. వారి వెంట విఠ్యాల యువనాయకుడు చంద్రశేఖర్, గ్రామనాయకులు ఉన్నారు.

- షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 25

చెరువులో నింపిన మట్టి తొలగింపు

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 25 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి మాసాబ్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో పోసిన మట్టిని మంగళవారం ఇరిగేషన్ శాఖ డీఈ చెన్నకేశవ రెడ్డి, ఏఈ వంశీధర్ తొలగించారు. ఈ సందర్భంగా డీఈ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ తుర్కయాంజాల్ మాసబ్ చెరువు పరిధి సర్వే నెంబర్ 173, 175 ఎఫ్‌టీఎల్ పరిధిలో సత్యనారాయణ వ్యక్తి పోసిన మట్టిని తొలగిస్తున్నామన్నారు. అతడిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో కబ్జాకు యత్నించిన నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాసబ్ చెరువుకు దగ్గరలో నిర్మాణాలు చేపడితే ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌వోసీ పొందాలని సూచించారు.

మాసబ్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టిని తొలగిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలి

షాబాద్, ఫిబ్రవరి 25: గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడల్లో రాణించాలని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రూ.50లక్షలతో షాబాద్‌లో స్టేడియం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, వెంకట్‌యాదవ్, క్రీడల నిర్వాహకులు మహేశ్‌యాదవ్, రమేశ్‌యాదవ్, శ్రీరాంరెడ్డి, ధనుంజయ్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, మధుకర్‌రెడ్డి, ముఖ్రంఖాన్, సత్యం, ఇమ్రాన్, నర్సింహులు, అవిలాశ్‌గౌడ్, శశాంక్‌రెడ్డి, మునీర్, రాంచందర్, జయంత్‌రెడ్డి, శ్రీను, సురేందర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం

కడ్తాల్, ఫిబ్రవరి 25: మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు. సంఘం మండలాధ్యక్షుడిగా తిరుపతి (రావిచేడ్ పంచాయతీ కార్యదర్శి), గౌరవాధ్యక్షుడిగా శంకర్ (గోవిందాయిపల్లి పంచాయతీ కార్యదర్శి), అసోసియేట్ అధ్యక్షురాలిగా సాయిలక్ష్మి (మద్రిపల్లి పంచాయతీ కార్యదర్శి), ఉపాధ్యక్షులుగా జంగయ్య (మైసిగండి పంచాయతీ కార్యదర్శి), జంగయ్య (కర్కల్‌పహాడ్ పంచాయతీ కార్యదర్శి), ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్ (బాలాజీ నగర్ పంచాయతీ కార్యదర్శి), కోశాధికారిగా మహేశ్ (నార్లకుంటతండా పంచాయతీ కార్యదర్శి), కార్యవర్గ సభ్యులుగా రాజశేఖర్, సందీప్, చోటే, జగదీశ్, శివప్రసాద్, కృష్ణామాచారి, కుమార్, అశ్వక్‌బేగ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎంపీడీవో సుజాత సన్మానించారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సభ్యులతో ఎంపీడీవో సుజాత

ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న సైక్అర్బజ్

33కేవీ లైన్‌ను సవరించాలి

కొత్తూరు, ఫిబ్రవరి 25: 33 కేవీ ఎలక్ట్రిక్ లైన్‌ను పెంజర్ల ఊరు బయటి నుంచి తీసుకెళ్లాలని పెంజర్ల గ్రామస్తులు కొత్తూరు ఏఈ రమేశ్‌గౌడ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు సైక్అర్బజ్ మాట్లాడుతూ పెంజర్లలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 33 కేవీ లైన్ ఊరి మధ్యలో నుంచి వెళ్తున్నదని చెప్పారు. ఊరిలోని 60 ఇండ్ల మధ్యలో నుంచి వెళ్తున్నదని వివరించారు. దీనికోసం ఇప్పటికే ఇండ్లమధ్యలో నుంచి స్తంభాల కోసం గుంతలు తీశారని చెప్పారు. దీనివల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గ్రామం బయటి నుంచి పోల్స్ వేసి లైన్ ఏర్పాటు చేయాలని ఏఈకి వినతి పత్రం అందజేశామని చెప్పారు.

ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ తొలగింపు

రాళ్లను తొలగించిన రెవెన్యూ అధికారులు

కేశంపేట, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని భైర్కాన్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 53/37 ప్రభుత్వ భూమిలో పాతిన ఫెన్సింగ్ రాళ్లను రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ వేసి కబ్జా వేసే ప్రయత్నం చేసిన ఘటనపై గ్రామస్తుల ఫిర్యాదుతో స్పందించిన రెవెన్యూ అధికారులు ఆర్ఐ నివేదిత ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని పరిశీలించి రాళ్లను తొలగించారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేయాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్లపై మురుగు..

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 25: మున్సిపాలిటీలో మురుగు సమస్య వేధిస్తున్నది. ఒక్కటి రెండు చోట్లు కాదు, పదు చోట్ల మురుగు రోడ్లపై పారుతున్నది. ముందువెళ్తున్న వాహనాల కారణంగా వెనుక వస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు పడుతుండటంతో దుర్వాసనను భరించలేకపోతున్నామని చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు సమస్య తీర్చాలని కోరుతున్నారు.